క్లుప్తంగా

73 మందికి కోవిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం 73 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

బదిలీపై వెళ్లే ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలి

హత్నూర(సంగారెడ్డి): ఉపాధ్యాయులకు బదిలీల్లో ఇతర జిల్లాలకు అవకాశం కల్పించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్ డిమాండ్ చేశారు. హత్నూరాలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న ఉపాధ్యాయ ప్రమోషన్స్, బదిలీల్లో 317 జీవో ద్వారా గత సంవత్సరం జిల్లాలు మారిన ఉపాధ్యాయులకు పాత స్టేషన్ పాయింట్స్ ఇచ్చి బదిలీల్లో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 13 జిల్లాల స్పౌజ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఖేడ్‌లో సామూహిక కుంకుమార్చన



కుంకుమార్చనలో మహిళలు

నారాయణఖేడ్: వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఖేడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలో మహాహారతి, మహాప్రసాద వితరణ నిర్వహించారు.

ఘనంగా జాతర



స్వామివారిని దర్శించుకున్న నందీశ్వర్‌గౌడ్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు జగన్‌రెడ్డి తదితరులు ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

పంట సాగులో జాగ్రత్తలు పాటించాలి

ఏఓ శ్రీనివాస్‌రావు

జిన్నారం(పటాన్‌చెరు): పంట సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని గుమ్మడిదల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రావు సూచించారు. నాగిరెడ్డిగూడెంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటను సోమవారం అధికారులు పరిశీలించారు. వరి పంట సాగులో మెళకువలు, సోకే రోగాలు, వాడాల్సిన మందులపై అవగాహన కల్పించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పంట సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బెంకనెల్లిలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్: బీదర్ జిల్లా, బెంకనెల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం విజయ్‌బుజ్జితో కలిసి హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖేడ్‌కు చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జి రూ.5లక్షలు వెచ్చించి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించడం అభినందించదగ్గ విషయమన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ చౌహాన్, వైస్ చైర్మన్ బాలాజీ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు నవాబ్, బీఆర్ఎస్ నాయకులు సంగప్ప పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

14 రోజుల జైలు

పటాన్‌చెరు టౌన్: ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 14 రోజుల జైలు శిక్ష పడిన సంఘటన భానూర్–బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సాయిలు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...గత ఏడాది నవంబర్ 9న రామచంద్రాపురం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ వెలిమెల తండాలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఒక వర్గంలో 8 మందిని, మరొక వర్గంలో ఆరు మందిని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరు పర్చగా వారికి న్యాయమూర్తి 14 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

బాబోయ్.. కోతులు

- వేల సంఖ్యలో గ్రామాల్లో పెరుగుతున్న కోతులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు



జిన్నారంలో కోతులగుంపు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రతినిత్యం భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏళ్ల నుంచి కోతుల సంఖ్య గ్రామాల్లో పెరుగుతూనే ఉన్నాయి. కోతుల దాడుల్లో చిన్నారులు, ప్రజలు గాయాలపాలవుతున్నారు. ఇళ్లలోకి చొరబడటమే కాకుండా భయానక వాతావరణాన్ని కోతులు సృష్టిస్తున్నాయి. జిన్నారం, గుమ్మడిదలల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. రోజురోజుకి కోతుల సంఖ్య ప్రతినిత్యం వేలసంఖ్యలో పెరుగుతున్నాయి. కోతుల గుంపును చూసి ప్రజలు భయపడుతున్నారు. ఇళ్లలో తలుపులు తెరిచి ఉంటే చాలు లోపలికి చొరబడుతున్నాయి. ఇళ్లలోని వస్తువులను చెల్లాచెదురు చేస్తున్నాయి. ఇంటి బయట ఎలాంటి తినే వస్తువులు పెట్టిన సరే కోతుల గుంపు దాడి చేసి వాటిని తింటున్నాయి. పెంకుటిళ్లపై గుంపులుగా వస్తున్న కోతులు పెంకులను తీసేస్తున్నాయి. కోతులను ఇళ్లపై నుంచి వెళ్లగొట్టేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కోతుల దాడిలో చిన్నారులు గాయాలపాలవుతున్నారు. చిన్నారులు ఒంటరిగా బయటకు వెళ్లేందుకు కోతులను చూసి జంకుతున్నారు. కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, గుమ్మడిదల, జిన్నారం, వావిలాల, గడ్డపోతారం, ఖాజీపల్లి గ్రామాలు అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్నాయి. దీంతో కోతులు గ్రామాల్లోకి చొరబడుతున్నాయి. గ్రామాల్లోకి కోతులు రాకుండా ఉండేలా అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు చేపడుతున్నాం

కోతులు అడవుల్లోకి వెళ్లేలా, పండ్ల తోటలను పెంచేలాచర్యలు చేపడుతున్నాం. కోతుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈ సమస్యను సత్వరమే పరిష్కరిస్తాం.

– షహీన్, అటవీశాఖ అధికారి

అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే క్రాంతికిరణ్



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జోగిపేట(అందోల్): అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. శ్రీ సోమవంశ క్షత్రియ సమాజ్ కమ్యూనిటీ హాల్‌ను అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఖాదిరాబాద్ రమేష్, మాజీ ఏఎంసీ ఎం. మల్లికార్జున్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉదయ్‌బాబూమోహన్, మాజీ ఎంపీపీ హెచ్.రామాగౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు లింగాగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ సునిత, సత్యం, సోమవంశ క్షత్రియ సమాజ్ సంఘం అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి రత్నపురి గోపినాథ్, ఉపాధ్యక్షుడు సంతోష్, కోశాధికారి రత్నపురి భాస్కర్, శ్రావణ్ నందుకుమార్ పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

ఎమ్మెల్యే మాణిక్‌రావు



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): పల్లెలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె ప్రగతి అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కవేలి, చింతల్ ఘాట్, కొత్తూర్(డి), వెంకటాపూర పోతిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, బిలాల్‌పూర్ గ్రామాలలో పర్యటించారు. ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, ఎస్సీఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ స్రవంతి అరవింద్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సర్పంచులు శాంతమ్మ, రాజశేఖర్, సంగారెడ్డి, రవి కిరణ్, కృష్ణ, ఎలబంటి పూలమ్మ, కృష్ణ, జి రమేష్, ఎంపీటీసీలు బక్కారెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాతరి ఆనంద్, సంపత్, రియాజ్, మధుసూదన్‌రెడ్డి, ఎస్‌కే జావేద్, పట్లోళ్ల ప్రభుపటేల్, సాయి ప్రణీత్‌రెడ్డి, రియాజోద్దీన్, మాణ్యయ్యగౌడ్, బండి మోహన్, రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



జిన్నారం(పటాన్‌చెరు): శిబిరాన్ని సందర్శిస్తున్న కమిషనర్ రాజేంద్రకుమార్



పటాన్‌చెరు టౌన్: వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

జిన్నారం(పటాన్‌చెరు): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ సూచించారు. సోమవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని కమిషనర్ సందర్శించారు.

పటాన్‌చెరు టౌన్: బండ్లగూడలోని వార్డు కార్యాలయంలో కంటి వెలుగును కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించారు.

ఝరాసంగం(జహీరాబాద్): పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ఝరాసంగంతో పాటు కొల్లూర్ గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య పేర్కొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్, గణేష్‌పూర్ తదితర గ్రామాల్లో కంటి వెలుగు కొనసాగుతుంది. జహీరాబాద్ డీఎల్‌పీఓ రాఘవారావు, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి పరిశీలించారు.

సంగారెడ్డి టౌన్: 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంఓ అర్చన అన్నారు. కొత్లాపూర్ గ్రామంలో కంటి వెలుగు కొనసాగుతున్నాయి.



న్యాల్‌కల్(జహీరాబాద్): కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ

కోహీర్(జహీరాబాద్): మనియార్‌పల్లి గ్రామంలో ఊరడమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోచమ్మనాగులు, హులాలక్ష్మి అమ్మవార్లకు ఘనంగా బోనాలు సమర్పించారు.

జహీరాబాద్: కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సంక్షిప్త వార్తలు

◆ పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

జహీరాబాద్ టౌన్: పీఆర్‌టీయూ నూతన సంవత్సర డైరీని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయమోహన్‌రెడ్డి మొగుడంపల్లిలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల సమస్యలను ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చంద్రురాథోడ్, ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, పడియాల్ తండా సర్పంచ్ రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

◆ గుడి జెండాను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

జహీరాబాద్ టౌన్: హోతి(కె) తండాలో సేవాలాల్ గుడి జెండాను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన జన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన జన సమితి అధ్యక్షుడు వినోద్ నాయక్ మాట్లాడుతూ శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ గుడి జెండా ధ్వంసం చేసిన వారిని శిక్షించాలన్నారు. బీఎస్‌పీ నాయకులు అలెగ్జాండర్, జుబేర్, సునీల్, సిద్దార్థ్, పాల్గొన్నారు.

◆ అభ్యసన స్థాయిని పెంచుకోవాలి

మునిపల్లి(అందోల్): కనీస అభ్యసన స్థాయిని పెంచుకోవాలని ఎంఈఓ దశరథ్ విద్యార్థులను కోరారు. లింగంపల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, యూసుఫ్ అమ్మద్, ఇర్ఫాన్ హబీబ్ పాల్గొన్నారు.

◆ ముదిరాజ్‌లు అభివృద్ధి చెందాలి

జహీరాబాద్ టౌన్: ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు అన్నారు. శాంతినగర్‌లోని ముదిరాజ్ భవనంలో సోమవారం డివిజన్‌స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నాయకులు నారాయణ, సంగప్ప పాల్గొన్నారు.

◆ బీఎస్పీ మండల కమిటీ ఏర్పాటు

ఝరాసంగం(జహీరాబాద్): బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా షేక్ ఇస్లాం హైమద్‌ను ఎన్నుకున్నారు. ఝరాసంగంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, జహీరాబాద్ ఇన్‌చార్జ్ అలెగ్జాండర్‌లు నియామక పత్రాన్ని అందించారు.

రైతు బజార్‌ను అందుబాటులోకి తెస్తాం



పనులను పరిశీలిస్తున్న సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ రైతు బజార్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. సోమవారం రైతుబజార్ లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నరసింహ, ఐలేష్ యాదవ్, తిలావత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



క్రీడాకారులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ప్రథమ క్లాసిక్ డెడ్ లిఫ్ట్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభు, నిర్వాహకులు రవికుమార్ పాల్గొన్నారు.

ఐనోల్ మల్లన్న జాతరలో:

ఐనోలు గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న సీఐ సీతారాం రెడ్డి

పటాన్‌చెరు టౌన్: కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ రూపొందించిన కేలండర్‌ను సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో పటాన్ చెరు ఎక్సైజ్ సీఐ సీతారాం రెడ్డి ఆవిష్కరించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, పటాన్‌చెరు అధ్యక్షుడు వెంకటేశం గౌడ్, పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఖేడ్ పవర్ డీజే అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023సంవత్సర కేలండర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.సంజీవరెడ్డి సోమవారం ఖేడ్‌లోని తన నివాసగృహంలో ఆవిష్కరించారు. అసోసియేషన్ బాధ్యులు గోపి జైస్వాల్, నయీమ్, సుకుమార్ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు గుమ్మడి సతీష్, టేక్మాల్ మండల కేలండర్‌ను ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అందోలు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

బీరప్ప విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

ఝరాసంగం(జహీరాబాద్): ఎల్గోయి గ్రామంలో బీరప్ప విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పెద్దగొల్ల కిష్టన్న యాదవ్, దండు గుండప్ప యాదవ్‌లు తెలిపారు. నేటి నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉత్సవ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

నేటి నుంచి ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

11రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలు



ఆదినారాయణ స్వామి ఆలయం

జిన్నారం(పటాన్‌చెరు): సుమారు వెయ్యి ఏళ్ల చరిత్ర ఉన్న ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. 11 రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నధమౌతున్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొడకంచి గ్రామంలో ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను 24 నుంచి పదమూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేలా దేవాలయ వంశపారంపర్య నిర్వాహకులు ఏర్పాట్లు చేపడుతున్నారు. కంచికి వెళ్లకున్నా కొండ కంచికి వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలనే నానుడి ఇక్కడ ఆచారంలో ఉంది. దేవాలయంలోని వెండి, బంగారు బల్లులు ఇక్కడ ప్రాచుర్యం పొందింది. ఈ బల్లులను స్పర్శిస్తే దోషాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. 28న స్వామివారి కల్యాణోత్సవం, ఫిబ్రవరి 1న స్వామివారి రథోత్సావం, జాతర నిర్వహిస్తారు. స్వామివారి దేవాలయం పంట పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక్కడ కోనేరు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. జిన్నారం మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో జాతరకు తరలి వస్తారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా పటాన్‌చెరు, నర్సాపూర్, హైదరాబాద్, బాలనగర్, బొంతపల్లి కమాన్ నుంచి అధికారులు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు



స్వామివారి ఉత్సవాల్లో భాగంగా పదకొండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం. కల్యాణోత్సవం, రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం.

– రామాజీరావు, దేవాలయ ట్రస్టీ ఫౌండర్

దేవాలయాల నిర్మాణానికి విరాళం



దేవాలయ నిర్వాహకులకు నగదు అందజేస్తున్న ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు

పటాన్‌చెరుటౌన్: చిట్కుల్ గ్రామంలో సనా ఫేజ్–1 కాలనీలో ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.2లక్షలు, ఫేజ్ –2 ఎల్లమ్మ దేవాలయానికి రూ.2లక్షల చొప్పున బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ గ్రామ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ సహకారంతో ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు ముత్యాలు అందజేశారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ...నీలం మధు సహకారంతో ఎస్ఎంఆర్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిలు గౌడ్, సునీల్, మిశ్రా, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, హరినాథ్, శివా రెడ్డి, వీరభద్ర చారి, సంజీవ, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరుటౌన్: దేవి శ్రీ చైతన్య లహరి కూచిపూడి క్లాసికల్ డ్యాన్స్ అకాడమి ఇస్నాపూర్‌లో విద్యార్థినిలకు కాస్ట్యూమ్స్‌కు రూ. లక్ష విరాళాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ సూచన మేరకు ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి ముత్యాలు, పటేల్, నాగేంద్రబాబు, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర రూ.12 వేలు చెల్లించాలి

జోగిపేటలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

జోగిపేట(అందోల్): ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని, కనీస మద్దతు ధర రూ.12 వేలు చెల్లించాలని ఆందోల్ మండల సీపీఎం కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో పత్తి రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ వెంకటేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, మద్దతు ధర లేక వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పెట్టుబడి ఖర్చులు దృష్టిలో ఉంచుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు నరేందర్, భూమయ్య, రాములు, పోచయ్య, బాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి



యూజీడీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): మున్సిపల్ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో చేపట్టనున్న యూజీడీ నిర్మాణ పనులకు సోమవారం రోజారాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప, స్థానిక నాయకులు విఠల్‌చారి పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి



న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతిలో పాల్గొన్న ప్రిన్సిపాల్



నారాయణఖేడ్: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు వరప్రసాద్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నర్సింగ్‌రావు, అర్జున్, నవీన్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. గుమ్మడిదలలో జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి నివాళులర్పించారు.

కొండాపూర్(సంగారెడ్డి): బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ రాజేశ్వరరావు దేశ్‌పాండే, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, శివగంగుల నాగరాజు, మందుల నాగరాజు, కసిని వాసు, దోమల విజయకుమార్, సందీప్ కుమార్ నివాళులర్పించారు.

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్‌లు, హోప్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడారు. డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ వెంకటేశం పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): భజరంగ్‌దళ్, ఏబీవీపీ, వివేకానంద యూత్, జనహిత ఏకోపాధ్యాయ పాఠశాల గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు.

నారాయణఖేడ్: ఏబీవీపీ ఆధ్వర్యంలో 1,200మంది విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతబూని ర్యాలీ నిర్వహించారు. సంఘం శివాజీ జోనల్ ఇన్‌చార్జ్ అమూల్‌రావు, అనిల్, రాజు, పాల్గొన్నారు. ఖేడ్‌లో పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్ గౌడ్, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, మారుతిరెడ్డి, పత్తిరి రామకృష్ణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

'దళితులపై దాడులను అరికట్టాలి'



నిరసనలో పాల్గొన్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, దుర్గాప్రసాద్, ఇమ్మయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదవరెడ్డి, టిఎస్ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, మల్లేష్ ప్రభు, దత్తు, మల్లన్న, నాగన్న పాల్గొన్నారు.